క్లుప్తంగా

మానసిక రోగులకు వైద్య పరీక్షలు



పాన్‌గల్: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో సోమవారం మానసిక రోగులకు మానసిక వైద్య నిపుణురాలు డా. అంబుజా ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు పీహెచ్‌సీ డాక్టర్ హరినాథ్‌రెడ్డి తెలిపారు. వైద్య శిబిరంలో 28 మందికి పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



ఆత్మకూర్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ప్రైవేట్‌కు దీటుగా రాణించాలన్నదే వీజేఆర్ ఫౌండేషన్ లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని మూలమల్లలో పదో తరగతి విద్యార్థులకు వీజేఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు వలంటీర్లు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. రూ.20లక్షల వ్యయంతో 3,500 ఇంగ్లిష్ మీడియం, 1,500 తెలుగు మీడియం స్టడీ మెటీరియల్ బుక్కులను విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. కార్యక్రమాల్లో హెచ్‌ఎం సత్యమ్మ, వలంటీర్లు అనిల్, లక్ష్మణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

చెక్కుల పంపిణీ



ఆత్మకూర్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరయిన చెక్కులను సోమవారం మున్సిపల్ వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవియాదవ్ బాధిత కుటుంబాలకు అందజేసారు. మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండలంలోని మూలమల్లకు చెందిన వెంకట్‌కుమార్, దొబ్బలి వెంకటయ్యలకు చెక్కులను అందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు మహబూబ్‌పాష, నాయకులు ఆనంద్‌గౌడ్, రాజు, భీమన్న, షరీఫ్, శ్రీధర్‌జ్యోషి తదితరులు ఉన్నారు.

ఓటు హక్కు ఆయుధం

ఆత్మకూర్: ప్రజలకు పాలకులు మేలైన పాలనను అందించేందుకు ఓటుహక్కు ఆయుధంలా పనిచేస్తుందని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండాలని ప్రిన్సిపాల్ డీఎస్ రాజేశ్వర్‌రావు అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటుహక్కు ప్రముఖ్యత గురించి విద్యార్థులకు ఉపన్యాస పోటీలను నిర్వహించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని, ఓటు ప్రాధాన్యత గురించి తల్లి దండ్రులకు, గ్రామస్తులకు వివరించాలని సూచించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు భాగ్యవర్ధన్‌రెడ్డి, కురుమూర్తి, పావణి, విశ్వేశ్వర్ పాల్గొన్నారు.

ఓటరు నమోదులో నిబంధనలు పాటించాలి



వీపనగండ్ల: ఓటర్ లిస్టుల తయారీలో తప్పులు దొర్లకుండ చూసుకోవాలని తహసీల్దార్ పాండునాయక్ అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీఎల్‌ఓల సమావేశంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. చనిపోయిన ఓటర్లను జాబితా నుంచి తొలగించి, 18ఏళ్లు నిండిన వారిని జాబితాలో చేర్చడంలో నిబంధనలు విధిగా పాటించాలని బీఎల్‌ఓలకు సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీకాంత్, ఆర్‌ఐ కురుమూర్తి, బీఎల్‌ఓలు సుగుణాబాయ్, కృష్ణమ్మ, చంద్రకళ, శాంతమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

‘నీరా’తో ఆరోగ్యానికి మేలు

అమరచింత: స్వచ్ఛమైన ఈత చెట్టు నీరాను తాగడం ద్వారా ఆరోగ్యవంతంగా ఉంటామని మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ నాగభూషణంగౌడ్ అన్నారు. పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నీర సెంటర్‌ను సోమవారం గౌడ సంఘం అధ్యక్షుడు అశోక్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. పట్టణ ప్రజల కోసం ప్రతి రోజు ఉదయం ఆరు గంటల నుంచి పది గంటల వరకు లచ్చన్నగౌడ్ కాంప్లెక్స్‌లో అమ్ముతారని తెలిపారు. కార్యక్రమంలో కమలాకర్ గౌడ్, అంజిగౌడ్, నరసింహులుగౌడ్, శ్రీకాంత్‌గౌడ్, రాములుగౌడ్ ఉన్నారు.

‘కంటివెలుగు’లో అలసత్వం వద్దు

అమరచింత: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమం పనితీరులో సిబ్బంది అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా కంటి వెలుగు ప్రోగ్రాం క్వాలిటీ అధికారి డాక్టర్ పుష్పలత అన్నారు. కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని సింగంపేటలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ఆమె సోమవారం పరిశీలించారు. ఈమేరకు వైద్యాధికారి డాక్టర్ దీపికతో కంటి పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈమేరకు డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాల్లో అన్ని వసతులు సమకూర్చామని తెలిపారు. ప్రతి నిత్యం శిబిరాల పనితీరును పరిశీలించడానికి జిల్లా అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సింగంపేటలో మూడో రోజు 210 మంది కంటి పరీక్షలు నిర్వహించగా 70 మందికి కంటి అద్దాలను అందించామని డాక్టర్ దీపిక తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ నరసింహులు, హెల్త్ సూపర్‌వైజర్ సురేందర్‌గౌడ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

743 మందికి పరీక్షలు

పాన్‌గల్: మండలంలోని అన్నారం, మాందాపూర్, మల్లాయిపల్లి గ్రామాల్లో సోమవారం నిర్వహించిన కంటి వెలుగులో 743 మందికి పరీక్షలు నిర్వహించినట్లు పీహెచ్‌సీ డాక్టర్ హరినాథ్‌రెడ్డి తెలిపారు. ఇందులో 94 మందికి కంటి అద్దాలు, 23 మందికి కంటి ఆపరేషన్ కోసం సిఫార్సు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చాలి

మదనాపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని గోవిందహళ్లి, దుప్పల్లి గ్రామాల్లో సోమవారం ఎంపీపీ జన్ను పద్మావతి వెంకటనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కటి అద్దాలను పంపిణీ



గోవిందహళ్లిలో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ పద్మావతి

చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యాదమ్మ, డాక్టర్ ముజాఫర్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు జన్ను వెంకట్‌నారాయణ, జిల్లా రైతు సంఘం సభ్యుడు రవీందర్‌రెడ్డి, సర్పంచ్‌లు శివకుమార్, శ్రీనివాసులు, నాయకులు లక్ష్మీనారాయణ, మండల కోఆప్షన్ సభ్యుడు చాంద్ పాషా, ఉపసర్పంచ్ మనివర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోపాల్‌పేట: మండల కేంద్రంలోని కంటివెలుగు శిబిరాన్ని సోమవారం అదనపు డీఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రీనివాసులు సందర్శించారు. ఈ సందర్భంగా కంటివెలుగు లో వైద్య సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఉదయం 11గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు, సాయంత్రం 4 గంటలకు ఫైనల్ రిపోర్టును జిల్లా అధికారులకు పంపాలని సూచించారు. తాడిపర్తిలో 174 మందికి స్క్రీనింగ్ చేసి 54 మందికి అద్దాలు ఇచ్చి 14 మందికి ఆపరేషన్‌కు, గోపాల్‌పేటలో 183 మందికి స్క్రీనింగ్ నిర్వహించి 66 మందికి అద్దాలు ఇవ్వడంతో పాటు 26 మందికి ఆపరేషన్ కోసం సిఫార్సు చేసినట్లు సిబ్బంది ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.

అంధత్వ నివారణకు కంటివెలుగు

ఆత్మకూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమంతో అంధత్వ సమస్యలు తీరనున్నాయని జిల్లా కంటివెలుగు క్వాలిటీ అధికారి డాక్టర్ పుష్పలత అన్నారు. సోమవారం ఖానపూర్, పిన్నంచర్లలో కంటివెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. మూడో రోజు 535 మందికి పరీక్షలు నిర్వహించి 21 మందికి కంటి ఆపరేషన్ల కోసం ఎంపిక చేయగా 55 మందికి అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చెన్నయ్య, సర్పంచ్ లక్ష్మి, వైద్యులు రంజిత్‌రెడ్డి, శివలీల, దీపిక, నిఖిత, హెల్త్‌సూపర్‌వైజర్లు సామ్రాజ్యలక్ష్మి, సురేందర్‌గౌడ్, వైద్యసిబ్బంది ఉన్నారు.

కొత్తకోట రూరల్ (పెద్దమందడి): మండలంలోని వెల్టూర్‌లో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని సోమవారం ప్రత్యేక అధికారి రఘునాథ్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో ప్రత్యేక అధికారి మాట్లాడుతూ కేంద్రానికి వచ్చిన ప్రజలకు ఇబ్బందులు కలగకుండ పరీక్షలు చేయాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ అఫ్జల్, సర్పంచ్ కోట్ల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

సోళీపురంలో ప్రారంభం

ఖిల్లాఘనపురం: మండలంలోని సోళీపురంలో సోమవారం కంటివెలుగు కార్యక్రమాన్ని సర్పంచు పద్మశ్రీ ప్రారంభించారు. గ్రామంలో మొత్తం 226 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 39 మందికి అద్దాలు పంపిణీ చేశారు. ఆపరేషన్ కోసం 31 మందిని గుర్తించామని ఖిల్లాఘనపురం పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. కమాలోద్దీన్‌పూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వెనికింతడాలో మొత్తం194 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 23 మందికి అద్దాలు అందించారు. నలుగురిని ఆపరేషన్ కోసం సిఫార్సు చేశామని డాక్టర్ సౌజన్యలత తెలిపారు. కార్యక్రమంలో బాలీశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సింగంపేటలో..



గోపాల్‌పేటలో..



వెల్టూర్‌లో..

వాసవీమాతకు పూజలు



పాన్‌గల్: మండలంలోని కేతేపల్లి కన్యాకపరమేశ్వరీ ఆలయంలో సోమవారం వాసవీమాత ఆత్మర్పణ దినోత్సవాన్ని ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అభిషేకం, హోమం, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పూజారి వంశీకృష్ణ, ఆర్యవైశ్య సంఘం నాయకులు వీరప్రతాప్, రాంబాబు, శ్రీనివాసులు, చంద్రమౌళి, నవీన్, మురళీధర్, మాణిక్యం పాల్గొన్నారు.

కొనసాగుతున్న చౌడేశ్వరీదేవి ఉత్సవాలు

పెబ్బేరు: పట్టణంలో చౌడేశ్వరీ ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. సోమవారం తెల్లవారుజామున అమ్మవారి జ్యోతుల ఊరేగింపు, పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం అమ్మవారిని భారీ ఊరేగింపుతో తీసుకొచ్చి చిన్న ఆలయంలో భక్తుల దర్శనానికి ఉంచారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రతి ఇంటి నుంచి బోనాలను తీసుకొచ్చి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సమర్పించారు. అదనపు కలెక్టర్ అశిష్ సంగ్వాన్, పుర చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రెస్వామి, పుర కమిషనర్ జాన్ కృపాకర్, వార్డు కౌన్సిలర్లు, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మ, ఎంపీపీ ఆవుల శైలజ, మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు ఉదయం నుంచే బారులుతీరారు.

బడిఈడు పిల్లలు పాఠశాలలో చేరాలి

పాన్‌గల్: బడి ఈడు కలిగిన పిల్లలందరూ బడిలో చేర్పేలా తల్లిదండ్రులు తోడ్పాటునందించాలని ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సీఆర్పీల ఆధ్వర్యంలో బడిఈడు పిల్లల గుర్తింపుపై నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను ఎంఈఓ పరిశీలించారు. ఈ సందర్భంగా బడి బయట ఉన్న ఐదుగురు విద్యార్థులు సాయికుమార్, గణేష్, హైమద్, కేశవులు, పూజితలను గుర్తించి వారి తల్లిదండ్రులకు విద్య ప్రాముఖ్యతను తెలియపర్చి పాఠశాలకు పంపించేలా అవగాహన కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. ఐదుగురు విద్యార్థుల్లో నల్గురిని స్థానిక బాలుర ఉన్నత పాఠశాల, పూజితను బాలికల ఉన్నత పాఠశాలల్లో చేర్పించినట్లు ఎంఈఓ పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్ హెచ్‌ఎం విష్ణువర్ధన్‌రెడ్డి, బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మంజుల, ఎస్‌ఎంసీ చైర్మన్ రఫీక్, సీఆర్పీలు గోవింద్‌నాయక్, రమాదేవి, భార్గవి, ఐఈఆర్పీ సంతోష్ పాల్గొన్నారు.



బడిలో చేరిన విద్యార్థులతో ఎంఈఓ, హెచ్‌ఎం

సుభాష్‌చంద్రబోస్ పోరాట యోధుడు



వనపర్తిలో నేతాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: స్వాతంత్ర్యోద్యమంలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, పోరాట పటిమతో భరతమాత బానిస సంకెళ్లు తెంచేందుకు ముందుకు సాగిన ధీశాలి అని పలువురు నాయకులు కొనియాడారు. సోమవారం నేతాజీ జయంతిని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశానికి స్వేచ్ఛ వాయువులు అందించేందుకు ఆజాద్ హిందూ ఫౌజ్ దళాన్ని స్థాపించి ప్రతి భారతీయుడిని ఒక సైనికుడిలాగా మార్చే గొప్ప ప్రయత్నం చేసిన చరిత్ర నేతాజీకే దక్కిందన్నారు. కార్యక్రమంలో రాజారామ్‌ప్రకాశ్, కిరణ్‌కుమార్, రాధాకృష్ణ, గిరిరాజాచారి, నాయకంటి నరసింహశర్మ, రోహిత్, నందు, కమ్మరి గోపి, భూమయ్య, ఎంఈఓ ఉషారాణి, శ్రీకాంత్‌రెడ్డి, కోటేశ్వర్‌రెడ్డి, భరత్‌భూషణ్, నవీన్‌రెడ్డి, ఎస్.వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జిల్లాకేంద్రంలో..

పరీక్షలంటే భయం వీడాలి

కొల్లాపూర్: విద్యార్థులు పరీక్షల పట్ల భయాన్ని వీడాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు సూచించారు. ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు ఎగ్జామ్ వారియర్స్ ఆర్ట్ కాంపిటీషన్ కార్యక్రమం సోమవారం కొల్లాపూర్‌లోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు కార్యక్రమానికి హాజరై ఆర్ట్ కాంపిటీషన్‌లో పాల్గొన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. అంతకుముందు సుభాష్‌చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో శ్రీనివాస్‌యాదవ్, సత్యనారాయణగౌడ్, భరత్‌చంద్ర, పరశురాముడు, శివకృష్ణయాదవ్, రమేష్ పాల్గొన్నారు.



భక్తిశ్రద్ధలతో అమ్మవారి పట్టువస్త్రాల ఊరేగింపు



అమ్మవారి ఆలయానికి పట్టువస్త్రాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

అమరచింత: పట్టణంలో వెలసిన జములేశ్వరి దేవత ఉత్సవాలను పురస్కరించుకొని అమ్మవారి పట్టు వస్త్రాలను సోమవారం భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో ఆలయానికి తీసుకొచ్చారు. ప్రతి ఏడాది జములమ్మ దేవత ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి పట్టుచీరతో పాటు అమ్మవారి నగలను ఆలయానికి తరలించడం అనాదిగా వస్తున్న ఆనవాయితీ. పట్టణంలోని భక్త మార్కండేయ ఆలయం నుంచి అమ్మవారి పట్టుచీర, వెండి ఆభరాలను జములేశ్వరి మాత ఆలయానికి ఊరేగింపుగా తీసుకెళ్లారు. చిన్నారుల కోలాటాలతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆలయానికి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం నుంచి నెల రోజుల పాటు అమ్మవారి ఉత్సవాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు మంగలి నరసింహులు, నాయకులు మేర్వరాజు, కృష్ణారెడ్డి, క్యామ భాస్కర్, సత్యనారాయణ, హన్మంత్‌రెడ్డి, పారుపల్లి శ్రీను, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడేందుకే జేఏసీ

వనపర్తి టౌన్: సామజంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా బతికేందుకు అవకాశం కల్పించాలని స్వేచ్ఛ జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ సభ్యుడు బొల్లి ఆదాం రాజు అన్నారు. తెలంగాణ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో మానవహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతనంగా రాష్ట్రంలో 100కు పైగా సంఘాలతో ఏర్పడ్డ స్వేచ్ఛ జేఏసీ ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను ఎదిరించేందుకు ఏర్పడిందన్నారు. న్యాయపరంగా, స్వేచ్ఛగా జీవించాలనే వారిని బెదిరిస్తూ.. వారిపై దాడులు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ షేక్ యాస్మీన్ బాషాకు వినతి అందజేశారు. కార్యక్రమంలో అఖిల పక్ష ఐక్యవేదిక నాయకుడు సతీష్ యాదవ్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ గంధం లక్ష్మయ్య, కాంగ్రెస్ డీసీసీ మాజీ అధ్యక్షుడు శంకర్‌ప్రసాద్, దేవేందర్, గత్, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణయ్య, సాయిలీల, గోపాల కృష్ణ, గంధం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

శివ మాలధారుల నూతన కమిటీ ఎన్నిక

వనపర్తి క్రైం: జిల్లా కేంద్రంలోని చింతల హనుమాన్, రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం శివ మాలధారుల శివదీక్ష సేవా సమితి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బి.శ్రీశైలం, ప్రధాన కార్యదర్శులుగా పరశురాం, ఆంజనేయులు, కోశాధికారిగా మురళి, ఉపాధ్యక్షులుగా శాంతి, రామస్వామి, ఎద్దుల రవి, గౌరవ అధ్యక్షుడిగా ధర్మయ్య, బాలు, గౌరవ సలహదారులుగా శ్రీనివాసులు, అంజి, ప్రచార కార్యదర్శిగా భాను, మల్లిరెడ్డి, కార్యదర్శులుగా వెంకట్‌స్వామి, శంకర్, అశ్విన్, కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా నవీన్, చంటి, రఘు తదితరులను ఎన్నుకున్నారు.

నవజాత శిశువుల సంరక్షణపై అవగాహన

కొత్తకోట రూరల్ (పెద్దమందడి): నవజాత శిశువుల సంరక్షణపై మండలంలోని అంగన్‌వాడీ టీచర్లకు సోమవారం మండల కేంద్రంలోని మహిళా సమైక్య భవనంలో సూపర్‌వైజర్ సుధ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బలహీనమైన శిశువుల రక్షణ కోసం గ్రామాల్లోని అంగన్‌వాడీ టీచర్లు ఎప్పటికప్పుడు వారి వివరాలు సేకరించాలని సూచించారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి సూచనలతో మండలంలోని ప్రతి గ్రామంలో అంగన్‌వాడీ టీచర్లు ఇంటింటికి వెళ్లి బాలింతలకు, గర్భిణులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రామచంద్రమ్మ, రమాదేవి, వెంకటేశ్వరమ్మ, నారాయణమ్మ, శారద, వివిధ గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

రథం ప్రారంభం



కొత్తకోట: మండలంలోని అమడబాకులలో గల శ్రీస్వయంభు వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నూతనంగా తయారు చేసిన రథం (తేరు)ను వేద పండితులు శ్రీమన్ పురుషక్షత్ర మచార్యులు ఫణికుమార్, శ్రీమన్ మధుసూదన్ శర్మ శాస్త్రోక్తంగా పుణ్యవచనం, అగ్ని ఆరాధన, కుంభారాధన, మహా పూర్ణాహుతితో స్వామి వారి రథాన్ని ప్రారంభించారు. మంగళవారం నుంచి జాతర ప్రారంభం అవుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, సర్పంచ్ బుచ్చన్న, ఎంపీటీసీ శేషిరెడ్డి, కృష్ణయ్య, సత్యారెడ్డి, రంగారెడ్డి, సురేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, సురేంద్రచారి, రాములుయాదవ్ తదితరులు ఉన్నారు.

క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి



విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

కొత్తకోట: క్రీడల వలన శరీర ధృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్ అన్నారు. పట్టణ కేంద్రంలోని బుల్స్ ఏ లెవెన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు సోమవారం ముగిశాయి. ఈనెల 15నుంచి ప్రారంభించిన ఈ పోటీల్లో 36టీంలు పాల్గొన్నట్లు నిర్వాహకులు వికాస్, మహేష్, వినోద్, రాజ్‌కుమార్ తెలిపారు. ఫైనల్‌లో మదీనా జట్టు విజయం సాధించగా ట్రోఫీతో పాటు రూ.30వేలు నగదును, రన్నర్‌గా నిలిచిన విద్యానగర్ కాలనీ జట్టుకు రూ.15వేలు నగదును అందించారు. విజేతలకు బహుమతులను స్పాన్సర్ కౌన్సిలర్ పద్మ, అయ్యన్న దంపతులతో పాటు జెడ్పీవైస్ చైర్మన్ వామన్ గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ వంశీధర్‌రెడ్డి, ఎస్‌ఐ నాగశేఖర్‌రెడ్డి, ఎంపీపీ గుంత మౌనిక, మున్సిపల్ చైర్‌పర్సన్ పి సుఖేశిని అందజేశారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ జయమ్మ, పి.విశ్వేశ్వర్ తదితరులు ఉన్నారు.

బడుగుల అభ్యున్నతికి కృషి



నగదు బహుమతి అందజేస్తున్న నాయకులు

వనపర్తి టౌన్: అక్షర జ్ఞానం అంతంతే ఉన్న అట్టడుగు స్థాయి దళితుల పిల్లలను అత్యున్నత స్థాయికి చేర్చేందుకు గంధం చిన్న బాలయ్య నిరంతరం పరితపించేవాడని ప్రజా కవి జనజ్వాల, సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్‌గౌడ్, ప్రముఖ గాయకుడు రమాకాంత్ పేర్కొన్నారు. గంధం చిన్న బాలయ్య వర్ధంతి సందర్భంగా పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన పాటల పోటీల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం సోమవారం జిల్లా కేంద్రంలోని దళితవాడ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. పోటీల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుపొందిన తెలుగువాడ ఉన్నత పాఠశాల విద్యార్థులు నందినికి రూ.వెయ్యి, భవ్యశ్రీ రూ.500, ఇక్రా గ్రామర్ స్కూల్ విద్యార్థిని ఉజ్మాకు తృతీయ బహుమతి కింద రూ.300 చొప్పున నగదును అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, రాములు, గంధం నాగరాజు, బాలరాజు, రాజ్‌కుమార్, గంధం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



పాన్‌గల్: మండల కేంద్రానికి చెందిన సత్తారి లచ్చగౌడ్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాలలతో నివాళులర్పించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటేష్‌నాయుడు, మాజీ జెడ్పీటీసీ రవికుమార్, రాంచందర్‌యాదవ్, మాందాపూర్ సర్పంచ్ జయరాములుసాగర్, గోవర్ధన్‌సాగర్ పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో ర్యాలీ



వీపనగండ్ల: విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఏబీవీపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం కళాశాల విద్యా ర్థులు ర్యాలీ ని ర్వహించారు. జాతీయ నేతల స్ఫూర్తితో విద్యార్థులు పని చే యాలని సూచించారు.